KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 259 | గురువారం 21 ఆగస్టు 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


# మూసీ ప్రక్షాళనను అడ్డుకోవడం ఎందుకు..?

●హైదరాబాద్ అభివృద్ధికి మూసీ ప్రక్షాళన తప్పనిసరి ● మూసీ ప్రక్షాళనను అడ్డుకోవడంపై సీఎం రేవంత్ ప్రశ్న – నగరాన్ని ఆదర్శంగా నిలుపుకుందాం ●మూసీ నది ప్రక్షాళనతో హైదరాబాద్ గోల్డెన్ సిటీ అవుతుంది ●తెలంగాణ 'రైజింగ్ 2047': 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం ● 8 నెలల్లో 11 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులు పూర్తి చేయాలి ● హైదరాబాద్ సిలికాన్ వ్యాలీని మించే స్థాయికి చేరింది ● రాష్ట్రానికి కోట్లాది ఆదాయం తెస్తున్న రిజిస్ట్రేషన్ శాఖపై ప్రభుత్వం దృష్టి – సీఎం రేవంత్ రెడ్డి


2 లో

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

మూసీ ప్రక్షాళనతో హైదరాబాద్ అభివృద్ధి..

మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుంది అని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? వద్దా అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్మెంట్ చేయాల్సి ఉంది.

## కేవలం ఆయన వల్లే మంత్రిని కాగలిగా - కొండా సురేఖ


2 లో

మంత్రి పదవిపై కొండా సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాడు స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వ్లలనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్‌గా నిలిచానని అన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలి..

అన్ని పార్టీలకు ఎమ్మెల్సీ అద్దంకి కీలక పిలుపు


2 లో

ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఫుల్ క్లారిటీ వచ్చేసిందే. ఇప్పటికే ఎన్డీఏ నుంచి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణ, ఇండియా కూటమి నుంచి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి బరిలోకి దిగారు. ఈ నేపథ్యంలో అటు బీజేపీ.. అటు కాంగ్రెస్ తమ అభ్యర్థులను మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాయి.

## రేవంత్ రెడ్డి ఓ చేతకాని ముఖ్యమంత్రి

● రైతులకు యూరియా అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ● ఢిల్లీకి 51 సార్లు వెళ్లిన రేవంత్ ఒక్క యూరియా బస్తా కూడా తేలేకపోయారు● యూరియా సమస్యపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: హరీష్ రావు


2 లో

## మహిళా పోలీసులకు ప్రత్యేక గ్రీవెన్స్

తమిళనాడు తరహాలో మహిళా పోలీస్‌లకు యూనిఫార్మ్ ఉండాలి: సీతక్క కీలక సూచనలు


2 లో

కమిట్మెంట్, కాన్ఫిడెన్స్‌కు చిరునామా మహిళా పోలీసులు అని మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో తెలంగాణ మహిళా పోలీస్ తొలి సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై ప్రసంగించారు. మహిళా పోలీసుల సంక్షమం పట్ల ఒక కమిట్మెంట్‌గా ఈ సదస్సు నిలుస్తోందన్నారు. మహిళా శక్తినీ ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెూమ్ మినిస్టర్‌గా ఉన్నారని కొనియాడారు.

## దిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..!


2 లో


దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పై దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. 35 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ ఖండించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## బీజేపీ యేతర పాలిత రాష్ట్లలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది


2 లో

రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది.

## బెట్టింగ్ యాప్స్‌పై నిషేధం విధించడం సమాజ రక్షణ దిశగా తీసుకున్న ముఖ్యమైన అడుగు


2 లో

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిషేధ నిర్ణయాన్ని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హర్షించారు. ఇప్పటికే ఈ యాప్స్ కారణంగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అమాయకులు మోసపోయారని, ఆర్థికంగా కూలిపోయారని గుర్తుచేశారు. ఈ తరహా వ్యసనపరచే యాప్స్ వల్ల కుటుంబాలు నాశనం కావడంతోపాటు సమాజంలో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. బెట్టింగ్ యాప్స్‌పై నిషేధం విధించడం సమాజ రక్షణ దిశగా తీసుకున్న ముఖ్యమైన అడుగు అని అయన అభిర్ణించారు. అయితే కేవలం కొన్ని యాప్స్‌నే కాకుండా, ఇలాంటి దారుణ ప్రభావం చూపే మరికొన్ని యాప్స్‌పైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి అని ఆయన అన్నారు. అలాగే, ఈ యాప్స్ ఏ రూపంలోనూ దేశంలోకి రాకుండా చూడటం కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని ఆయన అన్నారు.

## నేటి మాట

విద్య, సంస్కారం, మంచిమాట, ఉన్న వారిని లోకం ఎప్పుడూ గౌరవిస్తుంది



\- సర్వేపల్లి రాధాకృష్ణన్

## పదేళ్ల లో రాని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది

●చేతకాని కాంగ్రెస్ వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు ●కేసీఆర్ హయాంలో ప్రణాళికబద్ధంగా ఎరువులు – ఇప్పుడు అలాంటి దృక్కోణం లేదు ● యూరియా కోసం రైతులు కష్టపడుతున్నా, ప్రభుత్వం కొరత లేదంటోంది ● బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు కాంగ్రెస్ నేతలే అమ్ముతున్నారన్న అనుమానం ఉంది: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత రెండు నెలలు గా యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఆరు నెలల ముందే ఎరువుల బస్తాలు సిద్ధంగా ఉంచేవారని, ఇప్పుడు ఒక ప్రణాళిక కూడా చేయట్లేదని ఆయన అన్నారు. అంతేకాకుండా.. కాంగ్రెస్ పార్టీ దున్నపోతు మీద వాన కురిసిన విధంగా వ్యవహరిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఢిల్లీకి రాహుల్ గాంధీని కలవడానికి వెళ్లి రేవంత్ రెడ్డి ఎదో ఒక పేపర్ ఇచ్చి వస్తున్నారని, ఇక్కడ పోలీసులను పెట్టి ఎరువుల బస్తాలు అమ్మే పరిస్థితి వచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో



## రాహుల్ గాంధీ మా బాస్ కాదు.. మోదీ మా బాస్ కాదు

బీఆర్ఎస్ మద్దతు.. ఎన్డీయే అభ్యర్థికా? ఇండియా కూటమి అభ్యర్థికా? అనే ఉత్కంఠ కొనసాగుతున్నవేళ.. ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఉపరాషష్ట్రపతి ఎన్నికపై జరిగేదంతా డ్రామా. బీసీలపై ప్రేమ నోటిపైనేనా.. చేతల్లో ఉండవా. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి.

2 లో

## కాళేశ్వరం కమిషన్‌పై నేడు తెలంగాణ హైకోర్టులో విచారణ


2 లో

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు.

## మూసీ ప్రక్షాళనను అడ్డుకోవడం ఎందుకు..?

మొదటి పేజీ తరువాయి



మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీని గోల్డెన్ సిటీ చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్ట్రాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు.

సిలికాన్ వ్యాలీని శాసించే స్థాయికి వచ్చాం..

అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటున్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు.

8 నెలల్లో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుల నిర్మాణం

కాగా, అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలి.. అన్ని పార్టీలకు ఎమ్మెల్సీ అద్దంకి కీలక పిలుపు

ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఫుల్ క్లారిటీ వచ్చేసింది. ఇప్పటికే ఎన్డీఏ నుంచి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణ, ఇండియా కూటమి నుంచి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి బరిలోకి దిగారు. ఈ నేపథ్యంలో అటు బీజేపీ.. అటు కాంగ్రెస్ తమ అభ్యర్థులను మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలుగు రాష్ట్రాల్లోన్ని అన్ని రాజకీయ పార్టీలకు కీలక పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి తెలంగాణ బిడ్డ కావడం మరింత గర్వకారణంగా ఉందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలన్నీ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. గతంలో పీవీ నరసింహా రావు రాష్ట్రం నుంచి పోటీ చేస్తే ఎన్టీఆర్ ఆయనకు పోటీగా అభ్యర్థిని పెట్టక తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారో.. నేడు చంద్రబాబు కూడా అదే విధంగా వ్యవహరించాలని తన ప్రతిష్టను నిలబెట్టుకోవాలని అన్నారు. ఇక పవన్ కళ్యాణ్‌తో పాటు కేసీఆర్, జగన్‌లు కూడా సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలిపి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పిలుపునిచ్చారు.

## బెట్టింగ్ యాప్స్‌పై నిషేధం విధించడం సమాజ రక్షణ దిశగా తీసుకున్న ముఖ్యమైన అడుగు

మొదటి పేజీ తరువాయి

కిందిస్థాయి పోలీస్ అధికారులపై ఈ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేసే బాధ్యత ఉందని, వారికి తగిన అధికారం ఇవ్వాలని సజ్జనార్ సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇప్పటికే ఈ యాప్స్‌పై నిషేధం ఉన్నప్పటికీ, అవి దొడ్డి దారుల ద్వారా మళ్లీ ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ మార్గాలను అన్వేషిస్తూ నిర్వాహకులు మరోసారి మార్కెట్‌లోకి ప్రవేశించే ప్రయత్నం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. "ఈసారి మాత్రం కఠిన చర్యలు తీసుకుని, యాప్స్ నిర్వాహకులకు ఎటువంటి అవకాశం ఇవ్వకూడదు. సమాజ రక్షణ కోసం కఠిన చట్టాలు, కఠిన అమలు తప్పనిసరి" అని సజ్జనార్ స్పష్టం చేశారు.

## దిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..!



దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పై దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. 35 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ ఖండించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

అసలేం జరిగిందంటే..!

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు దిల్లీ సీఎం రేఖా గుప్తా తన అధికారిక నివాసంలో ప్రతివారం 'జన్ సున్‌వాయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఊహించని పరిణామంతో ముఖ్యమంత్రి షాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి. దిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ.. దిల్లీ ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ముఖ్యమంత్రిపై దాడి చేయడం దారుణమన్నారు. ఇది ప్రత్యర్థుల కుట్ర కావచ్చని అనుమానం వ్యక్తంచేశారు. దీనిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆతిశీ కూడా ఈ ఘటనను ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదన్నారు. నిందితులపై దిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి క్షేమంగా ఉన్నారని భావిస్తున్నామన్నారు. ఈ దాడిని ఖండించిన దిల్లీ కాంగ్రెస్.. దురదృష్టకరమైన ఘటన అని పేర్కొంది. ముఖ్యమంత్రికే రక్షణ లేకుంటే సాధారణ మహిళల పరిస్థితి ఏంటని దిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ ఆందోళన వ్యక్తంచేశారు.

## మహిళా పోలీసులకు ప్రత్యేక గ్రీవెన్స్

మొదటి పేజీ తరువాయి

ఈ సదస్సులో మీరు ఇచ్చే సలహాలు సూచనలకు అనుగుణంగా మీ సంక్షేమం కోసం సీఎం సానుకూల నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ దేశంలో మహిళా పోలీస్ సింగ్‌కు ఇందిరా గాంధీ పునాదులు వేశారని, 1973లో కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో తొలి మహిళా పోలీస్ స్టేషన్ను ఇందిరా గాంధీ ప్రారంభించారని గుర్తుకుచేశారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా మహిళా పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు అయ్యాయని వివరించారు.

వృత్తి ధర్మం, మాతృత్వం మధ్య మహిళా పోలీసులు సంఘర్షణలు ఎదుర్కొంటారని తెలిపారు. కాబట్టి మెటర్నిటీలో ఉన్న మహిళా పోలీసులకు కొన్ని మినహాయింపులు ఇవ్వాలని అన్నారు. మహిళలకు కొన్ని ప్రత్యేక అవసరాలు ఉంటాయి కాబట్టి.. వాటి దృష్టిలో పోలీస్ శాఖ మహిళలా పోలీసులకు అండగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లోకి వచ్చే బాధితులకు భరోసాగా మహిళా పోలీసులు నిలవాలని సూచించారు. ప్రతి ఏడాది పోలీసులందరికీ జెండర్ సెన్సిటైజేషన్ ట్రైనింగ్ నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీసులకు వీక్లీ ఆఫ్, ప్రత్యేక పని వేళల సౌకర్యాలు కల్పించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. మహిళా పోలీసుల ప్రత్యేక అవసరాలపై అధ్యయనం చేసి నివేదిక ఇస్తే చట్టాలు చేస్తామని హామీ ఇచ్చారు. సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ హరాస్మెంట్ వంటి కేసులలో మహిళా పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. స్ట్రెస్ మేనేజ్‌మెంట్, కౌన్సెలింగ్ ప్రోగ్రాములు మహిళా పోలీసుల కోసం తప్పనిసరిగా ఉండాలన్నారు. మెటర్నిటీ, పోస్ట్-డెలివరి కాలానికి అనువుగా తమిళనాడు తరహాలో ప్రత్యేక యూనిఫార్మ్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల్లో మహిళా పోలీసుల కోసం ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను స్టడీ చేసి నివేదిక ఇస్తే వాటిని అమలు పరుస్తామన్నారు.

మహిళా పోలీసులకు అవసరమైన రెస్ట్ రూములు, వెల్నెస్ సెంటర్లను నెలకొల్పాలన్నారు. రాష్ట్రంలో 80 వేల మంది పోలీసులు ఉంటే.. అందులో మహిళా పోలీసులు కేవలం 7 వేల మంది మాత్రమే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా పోలీసుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళా పోలీస్ ఎదుర్కొంటున్న సమస్యలు సవాళ్లను అధిగమించేలా ఈ సదస్సు ఉపయోగపడుతుందన్న నమ్మకం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ పోలీస్ అధికారులు అభిలాష బిస్త్, చారు సిన్హా, షికా గోయల్, స్వాతి లక్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, కానిస్టేబుల్ నుంచి ఎస్పీ వరకు 400 మంది మహిళా పోలీస్ అధికారులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

## బీజేపీ ప్రవేశపెట్టిన బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకం



### : ఓవైసీ

ఏదైనా నేరం రుజువై 30 రోజులు జైలులో ఉంటే పదవి నుండి తప్పించాలనే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును తాము వ్యతిరేకిస్తున్నామని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. లోక్ సభ సమావేశం తరవాత ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రులను, మంత్రులను తొలగించాలనే కుట్రతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. ఈ బిల్లు రాజ్యంగా విరుద్దమని వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని ఈ చట్టం ద్వారా పోలీసు రాజ్యంగా మార్చాలని బీజేపీ భావిస్తోందని చెప్పారు. ఇది ప్రజాస్వామ్య సూత్రాలను దెబ్బతీసే విధంగా ఉందని మండిపడ్డారు. ఇదిలా ఉంటే కేంద్రం నేడు లోక్ సభలో ప్రవేశపెట్టిన మూడు బిల్లులను విపక్షాలు వ్యతిరేకించాయి. ఎంఐఎంతో పాటు ఇతర పార్టీల నాయకులు సైతం జైలుకు వెళితే పదివి రద్దు చేయాలనే బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలో లోక్ సభలో గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష ఎంపీలు అమిత్ షాపై పేపర్లు చింపి విసిరేశారు.

## రేవంత్ రెడ్డి ఓ చేతకాని ముఖ్యమంత్రి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన రైతుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు విమర్శించారు. "రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదు.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కుంభకర్ణుడిలా నిద్రిస్తున్నారు" అని ఆయన మండిపడ్డారు. రైతులకు కావలసిన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. "51 సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి ఒక్క యూరియా బస్తా కూడా తెచ్చే దమ్ములేదు. రైతులకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని హరీష్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలనలో రైతుల పాదాలను గోదావరి జలాలతో కడిగారని గుర్తుచేస్తూ.. "ఇప్పుడు రైతులను పోలీసుల కాళ్లు మొక్కించే పరిస్థితి తెచ్చింది రేవంత్ ప్రభుత్వం" అని ఆయన తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఢిల్లీలో ఉన్నా రైతుల కోసం ఏమాత్రం కృషి చేయలేదని, రైతుల సమస్యలను పట్టించుకోవడంలో విఫలమయ్యారని హరీష్ ఆరోపించారు. "ఏ ఎన్నికలు పెట్టినా రైతులే కాంగ్రెస్ కు గుణపాఠం చెపుతారు" అని ఆయన హెచ్చరించారు. తక్షణమే రైతులకు యూరియా అందించకపోతే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హరీష్ స్పష్టం చేశారు.

## కాళేశ్వరం కమిషన్‌పై నేడు తెలంగాణ హైకోర్టులో విచారణ



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది

రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది.

రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు.

ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## పదేళ్ల లో రాని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది

మొదటి పేజీ తరువాయి

ఏ ఊరికి పోయినా చేంతాడు అంత లైన్ కనిపిస్తుందని, ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు అని ప్రభుత్వం మాట్లాడుతోందని ఆయన అన్నారు. 24 గంటలు బురద రాజకీయాలు చేస్తున్నారని, మాకు మరో అనుమానం ఉందని, బ్లాక్ మార్కెట్ లో కాంగ్రెస్ నేతలు అమ్ముతున్నారు అని అనుమానం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ఏమో కొరత లేదు అంటున్నాడని, ఢిల్లీలో వాళ్ళ ఎంపీ లు ఏమో యూరియా కోసం ధర్నా లు చేస్తున్నారని, పదేళ్ల లో రాని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందని కేటీఆర్ ప్రశ్నించారు.

## రాహుల్ గాంధీ మా బాస్ కాదు.. మోదీ మా బాస్ కాదు

బీఆర్ఎస్ మద్దతు.. ఎన్డీయే అభ్యర్థికా? ఇండియా కూటమి అభ్యర్థికా? అనే ఉత్కంఠ కొనసాగుతున్నవేళ.. ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికపై జరిగేదంతా డ్రామా. బీసీలపై ప్రేమ నోటిపైనేనా.. చేతల్లో ఉండవా. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి. మేం ఏ కూటమిలో లేం. ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ మమ్మల్ని సంప్రదించలేదు. కానీ, రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన వ్యక్తిని కచ్చితంగా వ్యతిరేకిస్తాం..

రాహుల్ గాంధీ మా బాస్ కాదు.. మోదీ మా బాస్ కాదు. ఢిల్లీలో మాకు ఏ బాస్ లేరు. మమ్మల్ని నడిపించేవారెవరూ లేరు. తెలంగాణ ప్రజలే మా బాస్. అందుకే మేం కూర్చుని మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటాం. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణం మా నిర్ణయం ఉంటుంది.

బీజేపీ, కాంగ్రెస్.. రెండూ దౌర్భాగ్యమైన పార్టీలే. కానీ, తెలంగాణకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఎవరు తెస్తారో.. వారికే మా మద్దతు ఉంటుంది. సెప్టెంబర్ 9 లోపు ఎవరు ఎరువులు ఇస్తామంటే వారికి మద్దతిస్తాం" అని కేటీఆర్ అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. అయితే.. రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.

## 'కేవలం ఆయన వల్లే మంత్రిని కాగలిగా'.. కొండా సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు


మొదటి పేజీ తరువాయి

బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని.. ఆయన ఈ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడారు.

దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్‌ను నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటరును దేశానికి పరిచయం చేసిన మహనీయుడన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా, సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ముందుకు తీసుకెళుతున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు

## కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితం

### - తుమ్మల నాగేశ్వరరావు



యూరియా కొరతపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమైనవి అని తుమ్మల తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బఫర్ స్టాక్స్ లేకపోవడం వాస్తవం కాదని, యూరియా సరఫరాలో జరిగిన ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వ జాప్యం కారణమని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ, చెప్పుల క్యూ లైన్ డ్రామా లాంటి కార్యక్రమాలతో మభ్యపెడుతున్నాయని విమర్శించారు. తుమ్మల వివరాల ప్రకారం, తెలంగాణ రైతాంగానికి మొత్తం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరిగింది.

అందులో 2.10 లక్షల టన్నుల కొరత ఇంకా కొనసాగుతుందని, ముఖ్యంగా ఈ నెలలో వినియోగం ఎక్కువగా ఉండటం వల్ల అదనంగా 80 వేల టన్నులు అవసరమవుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు వ్యాఖ్యలను కూడా తుమ్మల తప్పుబట్టారు. అవి రైతాంగ సమస్యలపై అవగాహన రాహిత్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. "సవాళ్లు విసరడం కాదు, సమస్యకు పరిష్కారం కనుక్కోవడమే ముఖ్యమని" తుమ్మల స్పష్టం చేశారు. రైతాంగ శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

## రూ. 20 వేలు లంచం డిమాండ్ చేస్తూ... ఏసీబీకి చిక్కిన అటవీశాఖ ఉద్యోగి...



కోదాడ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్): సూర్యాపేట జిల్లా కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు.

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

## కాళేశ్వరం కూలలేదు.. సీఎం రేవంత్ రెడ్డి మైండ్ దొబ్బింది



హైదరాబాద్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్): రంగనాయక సాగర్ ప్రాజెక్టును సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ మ్యూసీ నదికి గోదావరి నీళ్ల తీసుకువెళ్తామన్న వ్యాఖ్యలపై హరీష్ రావు ప్రశ్నించారు. "మరి నీళ్ల ఎక్కడి నుంచి తీసుకువెళ్తారో ముందుగా సమాధానం చెప్పాలి. హైదరాబాద్‌కు కావాల్సింది కాళేశ్వరం జలాలే" అని అన్నారు. కాళేశ్వరం కూలడం కాదు, సీఎం రేవంత్ రెడ్డి మైండ్ దొబ్బింది అంటూ హరీష్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

కాళేశ్వరంపై చర్చకు నేను రెడీ.. కానీ సీఎం వస్తారా? లేక పీసీసీ చీఫ్‌గా వస్తారా? ముందుగా నిర్ణయించుకోవాలి అని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. కానీ రంగనాయక సాగర్‌లో నడిచే పంపులు కూడా కాళేశ్వరంలో భాగమే కాదా? దీనికి సమాధానం చెప్పాలి అని హరీష్ రావు డిమాండ్ చేశారు. వరద నీటిని ఒడిసి పట్టకుండా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి సీఎం బురద రాజకీయాలు చేస్తున్నారు అని హరీష్ రావు మండిపడ్డారు.

## అంగన్వాడీల్లో చిన్నారులకు త్వరలో అల్పాహారం : మంత్రి సీతక్క



హైదరాబాద్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ చిన్నారులకు త్వరలో అల్పాహారం పథకం ప్రారంభించనున్నట్లు తెలంగాణ మహిళ, శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్‌లోని 139 అంగన్వాడీ కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేశామని.. దీంతో 30 శాతం హాజరు పెరిగిందని చెప్పారు. ప్రతి చిన్నారికీ ఉదయం 100మి.లీ పాలు సరఫరా చేసే ఆలోచన ఉన్నట్లు తెలిపారు. అంగన్వాడీల్లోని వసతులపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. చిన్నారులకు వారంలో కనీసం ఒక రోజు ఎగ్ బిర్యానీ, వెజిటబుల్ బిర్యానీ వడ్డించాలన్నారు."అంగన్వాడీ భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి. ఇందిరమ్మ ఇళ్ల తరహాలో ఉచితంగా ఇసుక సరఫరా చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి అంగన్వాడీ భవనాలకు అనుమతులు మంజూరు చేస్తే ఇప్పటివరకు కేవలం 625 ప్రాంతాల్లోనే స్థలాలు గుర్తించారు. ఒక్కో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.12లక్షలు మంజూరు చేశాం. నిర్మాణాలు పూర్తయిన 22 భవనాలను స్థానిక ఎమ్మెల్యేలతో ప్రారంభోత్సవం చేయించాలి. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు యూనిఫాం చీరల పంపిణీ ప్రారంభించాలి"అని మంత్రి సీతక్క ఆదేశించారు.

## గోదావరి జలాలు విడుదల చేయాలని రైతుల ధర్నా



జనగామ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ):కరువు ప్రాంతమైన జనగామ నియోజకవర్గం నీళ్ల లేక, పంటలు సక్రమంగా పండగ ఉన్న పంటలు కాపాడుకోవడం కోసం కాలువలో ఉన్న గోదావరి జలాలు విడుదల చేయడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పలువురు రైతులు ఆరోపించారు. బుధవారం జనగామ మండలం వడ్లకొండ గ్రామ సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయాన్ని గోదావరి జలాలు విడుదల చేయాలని రైతులు కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం జనగామ- హుస్నాబాద్ ప్రధాన రహదారిపై పెద్దపాడు, పెదరామచర్ల, ఓబుల్ కేశవపూర్, బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామాల రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువులు, కుంటల్లో గోదావరి జలాలు విడుదల చేసి ఇక్కడి బోరుబావులు ఎండిపోకుండా ఉండటానికి అధికారులు కృషి చేయాలన్నారు. వర్షాకాలంలోనే పొలాలు బీడుగా ఉన్నాయని గోదావరి జలాలు విడుదల చేస్తే కొద్దిగా గొప్ప పంటలు వేసుకోవడానికి వీలుంటుంది అన్నారు. కరువు ప్రాంతమైన జనగామ పై ప్రభుత్వం పట్టించుకొని గోదావరి కాలువలకు నీటిని విడుదల చేయాలన్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల బాధను పట్టించుకుని కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని వేడుకున్నారు. ధర్నా నిర్వహిస్తున్న రైతులను పోలీసులు సర్దిచెప్పి ధర్నాను విరివింప చేశారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు కలిసి నీటిని విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీకి ప్లాన్.. గ్యాస్ కట్టర్లతో మెషిన్ ధ్వంసం..




నిజామాబాద్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): నిజామాబాద్ జిల్లాలో ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీ కలకలం రేపింది. జిల్లా కేంద్రంలో ఉన్న ఓ ఎస్బీఐ ఏటీఎంలో నగదు చోరీకి విఫలయత్నం చేశారు దుండగులు. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. నిజామాబాద్ లోని ఓ ఎస్బీఐ ఏటీఎం దగ్గరికి వ్యాన్ లో వచ్చారు మహారాష్ట్రకు చెందిన ముగ్గురు ముఠా సభ్యులు. గ్యాస్ కట్టర్లతో ఏటీఎం మెషిన్ ను ధ్వంసం చేశారు దుండగులు.ఈ క్రమంలో రూ. 5 లక్షలకు పైగా నగదు కాలి బూడిదైనట్లు తెలుస్తోంది.

ఘటన జరిగిన సమయంలో ఏటీఎంలో రూ. 25 లక్షలకు పైగా నగదు ఉన్నట్లు సమాచారం. గ్యాస్ కట్టర్లతో మెషిన్ ను ధ్వంసం చేయడంతో ఏటీఎంలోని కొంత నగదు కాలిపోయినట్లు తెలుస్తోంది. చోరీ జరుగుతున్న సమయంలో పెట్రోలింగ్ వాహనం రావడంతో దుండగులు అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది.

దుండగులను పట్టుకోవడానికి పోలీసులు సుమారు 18 కిలోమీటర్ల పాటు చేజ్ చేసినట్లు తెలిపారు. దుండగులు వ్యాన్ పొలాల్లో వదిలేసి వెళ్లినట్లు సమాచారం. చోరీకి యత్నించిన దుండగులు మహారాష్ట్రకు చెందినవారిగా గుర్తించామని తెలిపారు పోలీసులు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దుండగులు కోసం గాలిస్తున్నామని.. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు పోలీసులు.

## శ్రీశ్రీనగర్‌లో సమస్యల పరిష్కారిస్తాం : ఎమ్మెల్యే మాధరవరం



కేపీహెచ్‌బీ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): శ్రీశ్రీనగర్ కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం క్యాంపు ఆఫీస్‌లో నూతనంగా ఎన్నికైన శ్రీశ్రీ నగర్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే కృష్ణారావు అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీశ్రీ నగర్ కాలనీలో ప్రజా సమస్యలను గుర్తించి తనవద్దకు తీసుకోస్తే..ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. కమిటీ సభ్యులు సంఘటితంగా పనిచేసి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పి.దుర్గేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కిట్టు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు ఉన్నారు.

## మద్యం షాపుల లైసెన్స్‌లపై ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): తెలంగాణలో మద్యం షాపుల లైసెన్స్ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ రేవంత్ సర్కార్ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ క్రమంలో జనాభా ప్రాతిపదికన లిక్కర్స్ షాప్స్‌కు లైసెన్స్ ఫీజును ప్రభుత్వం ఖరారు చేసింది. ఐదు వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో వైన్స్ షాపు లైసెన్స్ ఫీజు రూ. 50 లక్షలుగా ఖరారు చేసింది. ఇక ఐదు వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటే.. రూ. 55 లక్షలు, అలాగే 50 వేల నుంచి లక్ష వరకు జనాభా ఉంటే రూ. 60 లక్షలు, లక్ష జనాభా నుంచి ఐదు లక్షల జనాభా ఉంటే.. రూ. 65 లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ. 85 లక్షలు, 20 లక్షలకు పైగా ఉన్న ప్రాంతాల్లో రూ. కోటి పది లక్షల లైసెన్స్ ఫీజు కింద చెల్లించాలని అబ్కారీ శాఖ నిర్ణయించింది.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది నవంబర్ 30వ తేదీతో మద్యం షాపుల లైసెన్లులు ముగియనున్నాయి. వచ్చే విడతకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అబ్కారీ శాఖ ముందుగానే కసరత్తు చేపట్టింది. అందులోభాగంగానే ఈ లైసెన్స్ ఫీజును నిర్ణయించింది.

## ఏఐ ద్వారా భక్తులకు 1-2 గంటల్లో శ్రీవారి దర్శనం: తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు



హైదరాబాద్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): ఏఐ ద్వారా భక్తులకు 1-2 గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తితిదేలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

"సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. తితిదే నుంచి ఒంటిమిట్టలో అన్నదానం కోసం రూ.4కోట్లు కేటాయించాం. గత పాలనలో 12 మంది వైకాపా వర్గీయులకు తిరుమలలో హోటళ్లు ఇచ్చారు. గతంలో హోటళ్ల కేటాయింపు మాఫియాలా తయారైంది. ప్రస్తుతం ఈ- టెండర్ల ద్వారా హోటళ్లు కేటాయించాం. తిరుమలలో త్వరలో కొత్త క్యాంటీన్లు ప్రారంభిస్తాం. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. శ్రీవారి దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఏడాది కాలంలో 30వేల నకిలీ వెబ్‌సైట్లను క్రాష్ చేశాం. భద్రతా చర్యల్లో భాగంగా అలిపిరిలో స్కానర్లు అప్‌డేట్ చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం. బర్డ్ ఆసుపత్రి విస్తరణపై దృష్టి సారించాం" అని తితిదే ఛైర్మన్ తెలిపారు.

తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా?..

తితిదే పరిధిలోని 90శాతం అటవీ ప్రాంతాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాలు వాడేలా చర్యలు తీసుకుంటున్నాం. తీర ప్రాంతాల్లో మతమార్పిడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మత మార్పిడులు జరగకుండా ఆలయాలు నిర్మించాలని నిర్ణయించాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 320 ఆలయాలు నిర్మించాం. మరో 500 నుంచి వెయ్యి ఆలయాలు నిర్మించాలని, ప్రతి రాష్ట్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తితిదే అనుబంధ ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో తితిదే ఆలయాలు ఉన్నాయి. తితిదే ఆలయాల విషయమై మిగిలిన రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాశాం. మిగతా రాష్ట్రాలు భూమి ఇవ్వగానే ఆలయాల నిర్మాణం చేపడతాం. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కరుణాకర్‌రెడ్డి అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది. సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎవరెవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో నాకు తెలుసు. రోజా టూరిజం ముసుగులో ఒక్కో దర్శన టికెట్ రూ.5వేలకు అమ్ముకున్నారు. తిరుమలలో ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?" అని బీఆర్ నాయుడు సవాల్ విసిరారు.



KR TV క్రాంతి
# ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

## ఏపీలో దారుణం.. అత్త, మామను చంపిన అల్లుడు.. భార్యపైనా కత్తితో దాడి



అమరావతి ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్‌లో దారుణం జరిగింది. అత్త, మామ, భార్యపై అల్లుడు కత్తితో దాడి చేయగా అత్త, మామ చనిపోగా భార్యకు తీవ్రగాయాలైన ఘటన తూర్పుగోదావరి జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని నల్లజర్ల మండలం ఘంటావరిగూడెంలో 12 ఏండ్ల క్రితం రామకోటేశ్వరరావు, నాగేశ్వరికి వివాహం జరిగింది. ఏడాది క్రితం నుంచి నాగేశ్వరి పుట్టింటిలో ఉంటుంది. తన గ్రామానికి రావాలని రామకోటేశ్వరరావు అనేక సార్లు కోరినా పట్టించుకోలేదు. దీంతో మామ బాబురావు(50), అత్త శారద( 45)ను అల్లుడు కత్తితో దాడిచేసి చంపివేశాడు. అడ్డువచ్చిన భార్య నాగేశ్వరిపైనా కత్తితో దాడిచేసి పారిపోయాడు. నల్లజర్ల పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్జీవీ 'వ్యూహం' సినిమా నిర్మాత దాసరి కిరణ్ అరెస్ట్




విజయవాడ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ దర్శకత్వం వహించిన 'వ్యూహం' సినిమా నిర్మాత దాసరి కిరణ్‌ను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. దాసరి కిరణ్‌ను విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ సినిమా ఆర్థిక లావాదేవీల విషయంలో పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. కిరణ్‌ను పోలీసులు విజయవాడకు తరలించి విచారిస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

## విశాఖలో లేడీ దొంగ హల్చల్.. కంట్లో కారం కొట్టి చోరీ.



విశాఖ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): ప్రస్తుత సమాజంలో.. ఏ పనిలో అయిన మగవాళ్ళకు ధీటుగా ఆడవారు తయారవుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. విద్యా రంగంలో కావచ్చు.. స్పోర్ట్స్‌లో కావచ్చు.. బిజినెస్‌లో కావచ్చు మేము ఏం తక్కువ కాదు అంటూ వారి ఉనికి చాటుకుంటున్నారు. మగవాళ్ళకు సమానంగా పనులు చేస్తూ.. దేనిలోనూ ఆడవారు తక్కువ కాదు అని నిరూపిస్తున్నారు. అయితే తాజాగా ఓ లేడీ కూడా మగవారితో పోటీ పడింది. పోటీ పడితే తప్పేంటి అంటారా... పోటీ పడింది.. చదువులోనో.. ఆటల్లోనో కాద్ అండి.. దొంగ తనంలో. అవును దొంగ తనంలో.. మగ దొంగలకు పోటీ ఇద్దామనుకుందో ఏమో.. మగ దొంగల మాదిరిగా నేరాలకు ఒడిగడుతోంది. విశాఖలో లేడీ దొంగ రెచ్చిపోయింది. లాసెన్స్ బే కాలనీలో ఇంటి ఆవరణలో కూర్చొని ఉన్న మహిళ కంట్లో కారం కొట్టి.. చేతికి ఉన్న బంగారు గాజులను లాక్కెళ్లింది. స్థానికులు పట్టుకుందామని ప్రయత్నం చేసిన వారి చేతికి చిక్కకుండా.. పరారయ్యింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అయితే.. పలు చోట్ల ఈ లేడీ దొంగ నేరాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పోలీసులు తెలిపారు. త్వరలోనే ఆమెను అరెస్ట్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## రౌడీషీటర్ శ్రీకాంత్ ప్రియురాలు.. నెల్లూరు లేడీ డాన్ అరెస్ట్..

నెల్లూరు ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): రౌడీషీటర్ శ్రీకాంత్ ప్రియురాలు.. అతడికి పెరోల్ వ్యవహారంలో కీలక పాత్ర పోషించడమే కాదు.. అతడి సహకారంతో నేరాలకు పాల్పడుతోందనే ఫిర్యాదులతో రౌడీషీటర్ శ్రీకాంత్ ప్రియురాలు అరుణను కోవూరు పోలీసులు అరెస్ట్ చేశారు. లేడీ డాన్, కిలాడీ లేడీ నిండిగుంట అరుణపై కేసులు నమోదు చేశారు.. అరుణపై సి ఆర్ నం : 246/2025 U/sec 127(2), 140(3), 308(5), 115(2) ఆర్ /డబ్ల్యు 3(5) BNS సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసుల.. అరుణతో పాటు మరో ముగ్గురిని ముద్దాయిలుగా చేర్చారు.. ఏ 1- నిడిగుంట అరుణ, ఏ 2- పల్లం వేణు, ఏ 3- అంకెం రాజ, ఏ 4- సీరం ఎలిష.. ఇలా నలుగురిని ఈ కేసులో ముద్దాయిలుగా పేర్కొన్నారు పోలీసులు.. మునగ వెంకట మురళి కృష్ణమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.. అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అద్దెకు తీసుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయమని మురళీ కృష్ణను కత్తితో బెదిరించినట్టు ఫిర్యాదు అందడంతో.. అరుణను అరెస్ట్ చేసిన పోలీసుల.. వైద్య పరీక్షలు నిర్వహించి నెల్లూరు కోర్టుకు తరలించారు.

మరోవైపు, రౌడీ షీటర్ శ్రీకాంత్ ప్రేయసి అరుణపై దృష్టి పెట్టారు నెల్లూరు జిల్లా పోలీసులు.. ఓ బిల్డర్ ని బెదిరించిన కేసులో అరుణతోపాటు మరో ముగ్గురు పై కేసు నమోదు చేసి.. విజయవాడ వెళు ్తండగా అద్దంకి సమీపంలో అరుణని అరెస్టు చేశారు కోవూరు పోలీసులు.. అరుణ ఆగడాలు మితిమీరిపోయాయంటూ.. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోవూరు పోలీసులను ఆశ్రయించారు లాయర్ రాజారావు.. గతంలో అనేక ఫిర్యాదులు చేసినా.. పోలీసులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలుగులో చిరు ఉద్యోగిగా కెరీర్ ప్రారంభించి.. దిశ ప్రొటెక్షన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా వెలుగులోకి వచ్చిన అరుణ.. పోలీసులతో విస్తృతంగా పరిచయాలు పెంచుకుంది.. స్టేషన్లలో సెటిల్‌మెంట్లు చేస్తుందనే ఆరోపణలు అరుణపై ఉన్నాయి.. ఇక, జిల్లా సెంట్రల్ జైల్లో ఉన్న రౌడీషీటర్



శ్రీకాంత్ కి పెరోల్ ఇప్పించడంలో అరుణది కీలక పాత్రగా చెబుతున్నారు..

ఇక, అరుణ వ్యవహారం వెలుగులోకి రావడంతో.. ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారు అరుణ బాధితులు.. దాడులు దౌర్జన్యాలను ప్రశ్నించినందుకు అరుణ తనపై కక్ష కట్టిందని లాయర్ రాజారావు పేర్కొన్నారు.. అరుణ ఓసీ అయితే.. ఎస్సీ అని చెప్పుకుంటూ అందరిని బెదిరిస్తుందంటున్నారు.. ఇంటి ఓనర్‌న బెదిరించి ఫ్లాట్‌ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అరుణ ప్రయత్నించింది.. అరుణ చేస్తున్న అరాచకాలను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు నోటీసుల రూపంలో పంపాను.. అరుణను కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలి అంటున్నారు లాయర్ రాజారావు..


## రాష్ట్రంలో నేరస్తులు రాజకీయ ముసుగులో పార్టీని నడుపుతున్నారు..



ఏపీ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): రాష్ట్రంలో నేరస్తులు రాజకీయ ముసుగులో పార్టీని నడుపుతున్నారు అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రతిపక్ష హోదా కూడా రాని పార్టీ ఏదైనా ఉందంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని విమర్శించారు. ఇక, వైసీపీ సోషల్ మీడియా అసత్య ప్రసారం చేస్తుంది.. ప్రజల్లో భయాందోళన సృష్టించడానికే వైసీపీ పని చేస్తుంది.. అమరావతి కొట్టుకుపోతుందని బెజవాడ మునిగిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని మంత్రి నిమ్మల ఆరోపించారు.

అయితే, ఇదే అభివృద్ధి కొనసాగితే వైసీపీ ఉనికి ఉండదనే ఆందోళనలో ఉన్నారని నిమ్మల రామానాయుడు చెప్పుకొచ్చారు. రాయలసీమలో రిజర్వాయర్లు కలకలాడుతున్నాయి.. చంద్రబాబు సారథ్యంలో వాటర్ మేనేజ్మెంట్ ఫ్లడ్ మేనేజ్మెంట్ తో సుపరిపాలన ఇస్తున్నాం.. భారతీయుల పండుగ ఆగస్టు 15వ తేదీన జాతీయ జెండాను కూడా ఎగరవేయని మనస్తత్వం ఉన్న వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. బెట్టింగ్ రాయుళ్లకి, గంజాయి రాయుళ్లను పరామర్శించడానికి ఆయనకి సమయం ఉంది.. కానీ, ఆగస్టు 15వ తేదీన గుర్తులేదు అని మంత్రి రామానాయుడు మండిపడ్డారు.

## ఐటీ అభివృద్ధికి రతన్ టాటా మా సలహాలను తీసుకున్నారు..



మంగళగిరి ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): మంగళగిరిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రతన్ టాటా గొప్ప వ్యక్తి.. ఆయన సింప్లీ సిటీ ఎంతో గొప్పది.. ఆయనతో నాకు వ్యక్తిగత అనుబంధం ఉంది.. రతన్ టాటా దేశానికి ఎంతో గొప్ప సేవ చేశారు.. రతన్ టాటా ఒక గొప్ప సామ్రాజ్యం ఏర్పాటు చేశారు.. టాటా ట్రస్ట్ ఏర్పాటు చేసి సమాజానికి ఎంతో గొప్ప సేవా కార్యక్రమాలు చేశారు.. రతన్ టాటా మరణం తర్వాత జరిగిన ఏపీ కేబినెట్ లోనే ఇన్నోవేషన్ హబ్ లకు రతన్ టాటా పేరుతో ప్రారంభించాలని నిర్ణయించాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

ఇక, రతన్ టాటా ఆశయాలను సజీవంగా ఉంచాలన్నదే మా ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఐటీ అభివృద్ధికి రతన్ టాటా మాతో సలహాలను పంచుకున్నారు.. అమరావతిలోని హబ్‌లో డీప్ టెక్, ఏఐ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పుకొచ్చారు. అలాగే, ప్రతి ఇంటికో ఎంట్రప్రెన్యూర్ ఉండాలని లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుంది.. నేను గతంలో ప్రతి ఇంటిలో ఒక ఐటీ ప్రొఫెషన్ ఉండాలని భావించా.. హై టెక్ సిటీ నిర్మాణం తరువాత హైదరాబాద్ లో ఐటీ రంగం అభివృద్ధి జరిగింది.. కోహినూర్ వజ్రం ఇక్కడ నుండే లండన్ వెళ్ళింది.. భారత్ అభివృద్ధిలో ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ ఎంతో కీలకం అన్నారు. కాగా, హైదరాబాద్ ఐటీ సిటీ, అమరావతి క్వాంటం వ్యాలీ సిటీ అని కొనియాడారు. అమరావతి నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.. ప్రపంచంలో భారతీయులు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని చంద్రబాబు తెలియజేశారు.


## టీడీపీ నాయకుల దోపిడీని అడ్డుకుంటాం : వైసీపీ మాజీ మంత్రి కాకాణి




అమరావతి ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): ఏపీలో లిక్కర్‌కేసుతో పాటు మరో 6 కేసుల్లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బెయిల్‌పై బుధవారం విడుదల అయ్యారు. దాదాపు 83 రోజుల పాటు వివిధ కేసుల్లో ఉన్న ఆయనకు అన్ని కేసుల్లో బెయిల్ మంజూరుకావడంతో నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై టీడీపీ, కూటమీ నాయకులు అక్రమంగా కేసులు పెట్టి జైలులో పెట్టారని, కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే తనపై కేసులు పెట్టారని ఆరోపించారు. సర్వేపల్లిలో టీడీపీ నాయకుడు సోమిరెడ్డి అవినీతికి అడ్డే లేకుండాపోయిం దని విమర్శించారు.

ఈ దోపిడీని పోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. కేసులు కోర్టుల్లో ఉన్నందున తానేమి వాటిపై మాట్లాడడం భావ్యంకాదని అన్నారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి దుర్మర్గమని అన్నారు.

## సాక్షి టీవీ, సాక్షి పత్రికపై తితిదే ఛైర్మన్ పరువు నష్టం దావా



తిరుపతి ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): సాక్షి టీవీ, సాక్షి పత్రికపై తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పరువునష్టం దావా వేశారు. ఈనెల 10, 14 తేదీల్లో సాక్షిలో నిరాధార వార్తలు ప్రచురించారని ఆయన ఆరోపించారు. ఈ వార్తలతో తన వ్యక్తిగత ప్రతిష్ఠతోపాటు భక్తుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. రూ.10 కోట్లు తితిదేకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సాక్షి టీవీ ప్రసారాలు నిలిపివేయాలంటూ సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారు

# 25 ఏళ్ల కాపురం.. ప్రియుడితో పట్టుబడ్డ భార్య.. ఇద్దరికీ పెండ్లి చేసిన భర్త..!




వారణాసి ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): ఆ ఇద్దరికి వివాహం జరిగి 25 ఏళ్లు. వారికి ఇద్దరు ఎదిగిన పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో భార్య తన ప్రియుడితో కలిసి రెడ్ హ్యాండెడ్‌గా భర్త కంటపడింది. దాంతో ఆ భర్త విచిత్రమైన నిర్ణయం తీసుకున్నాడు. ఇద్దరికీ దగ్గరుండి వివాహం జరిపించాడు. ఉత్తరప్రదేశ్ లోని వారణాసి నగరంలో ఈ ఘటన జరిగింది. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియా లో వైరల్‌గా మారింది.

వివరాల్లోకి వెళ్తే.. మీర్జాపూర్ జిల్లాకు చెందిన అర్వింద్ పటేల్, చందౌలి జిల్లా హమీద్‌పూర్‌కు చెందిన రీనాకు 25 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. 25 ఏళ్లుగా ఇద్దరూ కాపురం చేస్తున్నారు. వారికి ఇద్దరు ఎదిగిన పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో రీనాకు చందౌలికే చెందిన సియారామ్ యాదవ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా వివాహేతర బంధానికి దారితీసింది.

సియారామ్ గతంలో అర్వింద్ పటేల్‌కు చెందిన దుకాణంలో పనిచేసే వాడు. ఆ సమయంలోనే అతడికి రీనాతో పరిచయం ఏర్పడింది. అది క్రమంగా వివాహేతర బంధానికి దారితీసింది. దాదాపు 20 ఏళ్లుగా ఇద్దరి మధ్య వివాహేతర బంధం కొనసాగింది. వారిపై అనుమానంతో అర్వింద్ పటేల్ కొన్నేళ్లుగా పట్టుకునే ప్రయత్నం చేశాడు. ఎట్టకేలకు ఇప్పుడు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

దాంతో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం సియారామ్ కుటుంబసభ్యులకు కూడా విషయం తెలియజేశాడు. రీనా పుట్టింటి వాళ్లకు కూడా సమాచారం ఇచ్చాడు. ఇద్దరివైపు కుటుంబసభ్యులను పిలిపించి వారికి పెండ్లి చేయాలని నిర్ణయించినట్లు తెలిపాడు. రెండు వైపుల వారిని ఒప్పించి ఆ ఇద్దరికి వారణాసిలోని ఓ గుడిలో వివాహం చేశాడు. ఈ ఘటన ఇప్పుడు వైరల్‌గా మారింది.

# యాదాద్రి నారసింహుడికి రూ.2.35 కోట్ల ఆదాయం



యాదగిరిగుట్ట ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): గుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ. రూ.2.35 కోట్లకుపైగా ఆదాయం వచ్చింది. గత 27 రోజులకు భక్తులు సమర్పించిన కానుకల్లో నగదుతో పాటు 76 గ్రాముల బంగారం, 9 .475 కిలోల వెండి, విదేశీ కరెన్సీ కూడా ఉంది. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హుండీలను సిబ్బంది లెక్కింపు చేయగా.. రూ.2,35,32,627 ఆదాయం వచ్చినట్లు ఈవో వెంకటరావు తెలిపారు. సుప్రభాతంతో మొదలైన నిత్య పూజలు.. రాత్రి పవళింపుసేవతో ముగిశాయి. భక్తులు పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల నిర్వహించగా ఆలయానికి రూ.25,82,490 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# కవిత స్థానంలో.. గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్



హైదరాబాద్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. సంఘం కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత స్థానంలో ఈశ్వర్‌ను ఎన్నికోవడం గమనార్హం. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరపున ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది.

# ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి స్మారక బంగారు పతకం అందుకున్న విశ్వ విశ్వని విద్యార్థిని చిన్ని!



హైదరాబాద్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): అంగరంగ వైభవంగా జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వొకేషన్ కార్యక్రమానికి ఇస్రో ఛైర్మన్ డా. వి. నారాయణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వ విశ్వని ఇన్స్టిట్యూషన్స్ కు చెందిన MSN చిన్ని MBA ఫైనాన్స్‌లో టాపర్‌గా నిలిచి, అత్యున్నత గౌరవం అయిన ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి స్మారక బంగారు పతకంను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ డా. వి. నారాయణన్ విద్యా ప్రాముఖ్యతను ప్రశంసించారు. ప్రొఫెసర్ ఎస్. ఎస్. మూర్తి స్మారక బంగారు పతకం ప్రదానం చేశారు. ఈ ప్రతిష్టాత్మక బంగారు పతకంను డా. శ్రీదేవసేన, IAS, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్, తన తండ్రి అయిన ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి జ్ఞాపకార్థం ప్రవేశపెట్టారు. ప్రతీ ఏడాది MBA ఫైనాన్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ఈ బహుమతి ప్రదానం అవుతుంది. ప్రొఫెసర్ మూర్తి అత్యున్నత విద్యావేత్తగా, ఆదర్శ ఉపాధ్యాయుడిగా, నైతిక విలువలకు కట్టుబడి పనిచేసిన వారిగా ఎన్నో తరాలను స్ఫూర్తి పరిచారు.

ఈ సందర్భంగా డా. నారాయణన్ మాట్లాడుతూ.. ఎం.ఎస్. చిన్ని వంటి ప్రతిభావంతులైన విద్యార్థుల విజయాలు మన విద్యా వ్యవస్థ బలాన్ని చాటుతున్నాయి. భారత భవిష్యత్తు ఇలాంటి మేధావుల చేతుల్లో ఉంది. ప్రొఫెసర్ మూర్తి వంటి మహోన్నత ఉపాధ్యాయుల వారసత్వం కొత్త తరాలను నడిపించడం ఎంతో సంతోషకరం అని అన్నారు. ప్రొఫెసర్ మూర్తి స్ఫూర్తితో ఆయన శిష్యులు శ్రీ. శ్రీనివాస్ ఆచార్య, జి.ఎస్.ఎస్.వి. రావు, హైదరాబాద్‌లో విశ్వ విశ్వని ఇన్స్టిట్యూషన్స్ ను స్థాపించారు. తమ గురువు బోధించిన స్ఫూర్తిని ఆధునిక విద్యా వ్యవస్థలో విలీనం చేస్తూ.. శాస్త్రీయ క్రమశిక్షణ, పరిశ్రమ అనుసంధానంతోపాటు నైతిక విలువల సమన్వయంతో ఈ సంస్థను తీర్చిదిద్దారన్నారు.

అలాగే సహ వ్యవస్థాపకులు శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ.. ఈ బంగారు పతకం మాకు గర్వకారణం. ఇది కేవలం విద్యా ప్రతిభ మాత్రమే కాదు.. మా గురువు ప్రొఫెసర్ మూర్తి విలువలు, వారసత్వానికి ప్రతీక అని అన్నారు. ఎం.ఎస్. చిన్ని విజయం మా కట్టుబాటును మరింత బలపరుస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మరో సహ వ్యవస్థాపకులు జి.ఎస్.ఎస్.వి. రావు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ మూర్తి ఆదర్శాలు విశ్వ విశ్వని పునాది. ఒస్మానియా యూనివర్సిటీ కాన్వొకేషన్‌లో మా విద్యార్థిని బంగారు పతకంతో సత్కరించబడటం మాకు గౌరవం, ప్రేరణ అని అన్నారు.

ఇక అవార్డు గెల్చుకున్న ఎం.ఎస్. చిన్ని మాట్లాడుతూ.. ఈ బంగారు పతకం అందుకోవడం నాకు గొప్ప గౌరవం. ఇది నా కృషికి మాత్రమే కాదు, విశ్వ విశ్వనిలో నాకు అందిన మార్గదర్శకత్వం. అలాగే ప్రోత్సాహానికి గుర్తింపుగా భావిస్తున్నాను. నా విజయాన్ని నా గురువులకు, సంస్థకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఈ గౌరవం ఉస్మానియా యూనివర్సిటీ యొక్క శతాబ్దకాల విద్యా ప్రాముఖ్యతను, ప్రొఫెసర్ మూర్తి వారసత్వాన్ని, విశ్వ విశ్వని సంస్థలు భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తోంది.

విశ్వ విశ్వని ఇన్స్టిట్యూషన్స్ గురించి చూసినట్లయితే.. ప్రొఫెసర్ ఎస్. ఎస్. మూర్తి శిష్యులు స్థాపించిన విశ్వ విశ్వని ఇన్స్టిట్యూషన్స్, హైదరాబాద్‌లో నిర్వహణ, సాంకేతిక విద్యతో పాటు అనుబంధ రంగాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అందించడంలో అగ్రగామిగా నిలుస్తున్నాయి. మార్గదర్శకత్వం, నూతన ఆవిష్కరణలు మరియు విద్యా ప్రాముఖ్యతను పునాదులుగా చేసుకొని, విశ్వ విశ్వని గ్లోబల్ దృక్పథం కలిగిన, నైతిక విలువలకు కట్టుబడి ఉన్న నాయకులను తీర్చిదిద్దుతోంది.

# పుట్టినరోజునే నూరేళ్లు



తంగళ్లపల్లి ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): పుట్టినరోజున ఇంట్లో అమ్మ ఆశీస్సులు పొంది, దోస్తులతో ఆనందంగా గడుపొచ్చన్న యువకుడిని విద్యుత్ తీగల రూపంలో మృత్యువు కబళించింది. స్థానికులు తెలిపిన వివరాలు..తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్‌కు చెందిన కొమ్ము మైసయ్య - నవీన దంపతులు సిరిసిల్ల నెహ్రూనగర్‌లో నివాసం ఉంటున్నారు. మైసయ్య ఉపాధి కోసం గల్ఫ్‌లో ఉండగా..భార్య నవీన ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తోంది. వీరికి లక్ష్మీనారాయణ ఉరఫ్ లక్కీ(20), నిఖిల్, శ్వేత సంతానం. కొద్దిరోజులు హైదరాబాద్‌లో పనిచేసిన లక్ష్మీనారాయణ ఇటీవలే సిరిసిల్లకు వచ్చి ప్రైవేటుగా ఉద్యోగం చేస్తున్నాడు. వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు గణేశ్ ప్రతిమను తీసుకురావడానికి లక్ష్మీనారాయణ సోమవారం ఫ్రెండ్స్‌తో ఆర్మూర్ వెళ్లాడు.

పుట్టినరోజే కానరాని లోకాలకు..

మంగళవారం తన పుట్టినరోజు కావడంతో దోస్తులతో కలిసి అప్పటికే ఆర్డర్ ఇచ్చిన 15 అడుగుల వినాయక ప్రతిమను తీసుకొచ్చి వేడుకలు జరుపుకోవాలని లక్కీ, ఫ్రెండ్స్ నిశ్చయించుకున్నారు. సోమవారం రాత్రి వర్షంలో ఇబ్బందులు ఎందుకని ఫ్రెండ్స్ అందరూ ఆర్మూర్‌లోనే పడుకున్నారు. మంగళవారం ఉదయం సిరిసిల్లకు వినాయక విగ్రహంతో ప్రయాణమయ్యారు. కామారెడ్డి జిల్లా ఆరెపల్లి గ్రామ స్టేజీ వద్ద హైటెన్షన్ కరెంటు తీగలకు గణపతి విగ్రహానికి అమర్చిన ఇనుప పైపులు తగిలి లక్ష్మీనారాయణ, సాయి అనే ఇద్దరు స్నేహితులు అక్కడికక్కడే షాక్‌తో పడిపోయారు.

స్నేహితులు, స్థానికులు వెంటనే వారికి సీపీఆర్ చేయగా, సాయి మెలకువలోకి రాగా, లక్ష్మీనారాయణ అలానే పడిపోయాడు. వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మరో గంట సమయం గడిస్తే సిరిసిల్లకు చేరేవారు. కాగా, లక్కీ, సాయిలకు కాళ్లకు చెప్పులు లేకపోవడంతో షాకు తగిలినట్లు ఫ్రెండ్స్ చర్చించుకుంటున్నారు. పుట్టినరోజునే లక్కి జీవితం విషాదాంతంగా ముగియడం సిరిసిల్లలో తీరని విషాదం నింపింది.

# కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై సంచలన ఆరోపణలు



ఇంటర్నెట్ డెస్క్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజుపై తృణమూల్ కాంగ్రెస్ మహిళా ఎంపీలు సంచలన ఆరోపణలకు దిగారు. లోక్‌సభలో.. ఆయన, మరో కేంద్ర మంత్రి కలిసి తమపై దాడి చేశారని మీడియా ముందుకు వచ్చారు.

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే మూడు బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా.. లోక్‌సభలో అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు బిల్లు ప్రతులను చించి విసిరారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు.

ఆ సమయంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు కలుగు జేసుకున్నారు. “సభా కార్యకలాపాలకు అడ్డు తగలడం.. ప్రతిపక్షాలకే మంచిది కాదు. ప్రత్యేకించి కొత్తగా ఎన్నికైన ఎంపీలకు. మీరెంత రచ్చ చేస్తే.. ప్రజలు మిమ్మల్ని అంతగా తిరస్కరిస్తారు. కాబట్టి.. చర్చలో పాల్గొనండి అని కోరారాయన. అయినా విపక్ష ఎంపీలు వినలేదు.

అయితే నిరసన కొనసాగుతున్న టైంలో.. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, రవ్‌నీత్ సింగ్ బిట్టూ తమపై దాడి చేశారని టీఎంసీ ఎంపీలు మిథాలీ బాగ్, శతాబ్ది రాయ్ ఆరోపించారు. “ ఆ ఇద్దరూ మమ్మల్ని తోసేశారు.. దాడి చేశారు.. ఇది సిగ్గు పడాల్సిన విషయం” మిథాలీ బాగ్ మీడియాతో అన్నారు. అయితే..

దాడి ఆరోపణల నేపథ్యంలో స్పీకర్ కార్యాలయం స్పందించింది. ఎవరిపై అలాంటి దాడేం జరగలేదని ఓ ప్రకటన చేసింది. మరోవైపు.. అమిత్ షా ప్రసంగిస్తున్న టైంలో బిల్లుల ప్రతులను కొందరు విపక్ష ఎంపీలు చించేసి ఆయనపై విసిరేశారు. ఆ ఎంపీలను సస్పెండ్ చేయాలంటూ బీజేపీ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేసింది. దీంతో స్పీకర్ కార్యాలయం లోక్‌సభ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి

## : మంత్రి వివేక్ వెంకటస్వామి



మెదక్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. మెదక్ జిల్లా చేగుంటలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ సమక్షంలో పలువురు బీజేపీ,బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అనంతరం మాట్లాడిన మంత్రి వివేక్.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేద ప్రజలకు విద్యా, వైద్యం, ఇండ్లు అందిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో కమీషన్ల పాలన నడిచిందని ఫైర్ అయ్యారు. కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులిచ్చామని చెప్పారు వివేక్. కొత్త రేషన్ కార్డు దారులకు బియ్యం పంపిణీ కూడా చేస్తున్నామని చెప్పారు.

# కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారా..?

హెల్త్ న్యూస్ , 19 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఒకప్పుడు వయస్సు మీద పడిన వారికి మాత్రమే కీళ్ల నొప్పులు వచ్చేవి. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారికి కూడా ఈ సమస్య వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ నిల్వలు అధికంగా పేరుకుపోవడం, మద్యం విపరీతంగా సేవించడం, మాంసాహారం అధికంగా తినడం, ఉప్పును అధికంగా తినడం, శారీరక శ్రమ లేకపోవడం, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, థైరాయిడ్ వంటి అనేక కారణాల వల్ల చాలా మంది కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్యను పట్టించుకోకపోతే అది ఆర్థ్రైటిస్‌కు దారి తీస్తుంది. వృద్ధాప్యంలో ఎముకలు పెళుసుగా మారి ఆస్టియోపోరోసిస్ కూడా వస్తుంది. కనుక కీళ్ల నొప్పులు ఉన్నవారు వాటిని అశ్రద్ధ చేయకూడదు. కీళ్ల నొప్పులు సాధారణమైనవి అయితే కొన్ని జాగ్రత్తలను, చిట్కాలను పాటిస్తే చాలు, సులభంగా వీటి నుంచి బయట పడవచ్చు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం.

పసుపు..

కీళ్ల నొప్పులు ఉన్నవారు హీట్ థెరపీ లేదా కోల్డ్ థెరపీని పాటించవచ్చు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని వేడి నీటిలో ముంచి దాన్ని పిండి దాంతో నొప్పులపై కాపడం పెట్టవచ్చు. లేదా శుభ్రమైన వస్త్రంలో కొన్ని ఐస్ ముక్కలు వేసి దాంతోనూ మర్దనా చేయవచ్చు. ఇలా ఏవిధంగా అయినా సరే కనీసం 10 నిమిషాల పాటు మసాజ్ చేయాల్సి ఉంటుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కండరాలు ప్రశాంతంగా మారుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ ఆహారాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే తద్వారా కూడా కీళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇందుకు గాను పసుపు ఎంతో బాగా పనిచేస్తుంది. పసుపులో ఉండే కర్క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనంగా పనిచేస్తుంది. ఇది నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. పసుపును నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా పసుపును గోరు



వెచ్చని పాలలో కలిపి రాత్రి పూట తీసుకోవచ్చు. దీంతో కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

అల్లం..

అల్లంలోనూ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్ లా పనిచేస్తుంది. రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసాన్ని సేవిస్తుండాలి. లేదా అల్లంను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లలో కాస్త తేనె కలిపి రోజుకు 2 కప్పుల చొప్పున ఉదయం, సాయంత్రం తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. డాక్టర్ల సూచన మేరకు అల్లం సప్లిమెంట్లను కూడా వాడవచ్చు. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు, వాల్ నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలను రోజూ తింటున్నా కూడా కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చేపలను వారంలో కనీసం 2 సార్లు తినాలి. అదే వాల్ నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలు అయితే రోజూ గుప్పెడు చాలు. వీటిని నీటిలో నానబెట్టి తింటే మంచిది.

ఆకుకూరలు..


బెర్రీలు, ఆకుకూరలు, క్యాప్సికం వంటి వాటిల్లోనూ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు సైతం అధికంగానే ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆలివ్ ఆయిల్‌లో ఓలియోకాంథల్ అనబడే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. కనుక మీరు వంటల్లో సాధారణ నూనెకు బదులుగా ఆలివ్ ఆయిల్‌ను వాడితే మంచిది. కీళ్ల నొప్పులు, వాపులు ఉన్నవారు భారీ వ్యాయామాలను చేయలేరు. కనుక వారు కనీసం వాకింగ్ అయినా చేయాలి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ఫలితం ఉంటుంది. అలాగే సైకిల్ తొక్కడం, స్విమ్మింగ్ వంటివి కూడా చేయవచ్చు. కండరాలు కొన్ని చోట్ల దృఢంగా మారడం వల్ల కూడా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశాలు ఉంటాయి. దీన్ని తగ్గించుకోవాలంటే యోగా లేదా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. ఇలా పలు చిట్కాలను పాటిస్తుంటే కీళ్ల నొప్పులను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు.

## చిన్న పిల్లలకూ నిద్ర ఉండట్లేదు..

# మంచిగా పడుకోవాలంటే పేరెంట్స్ ఈ టిప్స్ పాటించాలి!

హెల్త్ న్యూస్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్):ఒత్తిడి.. పెద్దల్నే కాదు, పిల్లల్నీ చిత్తు చేస్తున్నది. విద్యాపరమైన టార్గెట్లలో బాల్యం బందీ అవుతున్నది. ఇక డిజిటల్ గ్యాడ్జెట్ల వాడకం.. పిల్లల నిద్రా నాణ్యతను దెబ్బతీస్తున్నది. వాటిల్లోంచి వచ్చే బ్లూలైట్ వల్ల.. నిద్రను నియంత్రించే మెలటోనిన్ సహజ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతున్నది. మొత్తంగా.. నేటితరం చిన్నారులకు కంటినిండా నిద్ర కరువైపోతున్నది. జీవనశైలిలో మార్పుల వల్ల ఈ సమస్య నుంచి బయట పడే అవకాశం ఉన్నది.

కొంతమంది పిల్లలు.. ఇలా పడుకోగానే అలా నిద్రలోకి జారుకుంటారు. కొందరికి అస్సలు నిద్రపట్టదు. అలాంటి వారిని నిద్రపుచ్చడానికి తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. జీవనశైలిలో వచ్చిన మార్పులే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, చిన్నారుల ఎదుగుదలలో ఆహారం తర్వాత నిద్రే కీలకమైంది. మెదడు వికాసానికీ నిద్ర దోహదం చేస్తుంది. కాబట్టి, పిల్లలకు కంటినిండా నిద్ర ఎంతో అవసరం. ఇందుకోసం పిల్లలకు ప్రత్యేక దినచర్యను అలవాటు చేయాలని చెబుతున్నారు నిపుణులు. కథల పుస్తకాలు చదవడం, చిన్నచిన్న వ్యాయామాలు, మృదువైన సంగీతం వినడం వంటివి పిల్లల మనసును ప్రశాంతపరుస్తాయి.



ఇక స్క్రీన్ టైమ్‌ను తగ్గించడం, పడుకునే ముందు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పక్కన పెట్టేయడం.. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. వారాంతాల్లోనూ ఒకే సమయానికి నిద్రలేచే అలవాటు.. నిద్ర చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక పిల్లల్లో నిద్రను ప్రోత్సహించడానికి.. బెడ్‌రూమ్ చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోవాలి. మంచం సౌకర్యవంతంగా ఉండాలి. మనసుకు ప్రశాంతత చేకూర్చే పుస్తకాలు కూడా మంచి నిద్రకు ఆహ్వానం పలుకుతాయి. రాత్రి పడుకునే ముందు శరీరాన్ని సున్నితంగా స్ట్రెచ్ చేయడం, యోగా లాంటివీ.. నిద్రకు సహకరిస్తాయి. అయితే, ఇలాంటి దినచర్యలను పాటించడం కేవలం స్వల్పకాలిక పరిష్కారం కోసమే కాదు.

ఇది పిల్లల్లో భావోద్వేగ పరంగా, మానసికంగా సానుకూల మార్పు తీసుకొస్తుంది. స్థిరమైన, ప్రశాంతమైన దినచర్య.. పిల్లలకు స్వీయ నియంత్రణపై నైపుణ్యాన్ని నేర్పుతుంది. దీర్ఘకాలంలో పిల్లలు ఒత్తిడిని నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. మెరుగైన భావోద్వేగాలను కలిగి ఉంటారు. మంచినిద్ర వేసే ఈ పునాది.. పిల్లల తరువాతి జీవితంలో మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని పలు సర్వేలూ చెబుతున్నాయి.

ఎవరెవరికి ఎంతెంత?

ఏడాదిలోపు పసిపిల్లలకు.. రోజుకు 12 నుంచి 16 గంటల నిద్ర అవసరం ఉంటుంది.

ఏడాది నుంచి రెండేళ్ల చిన్నారులు 11 నుంచి 14 గంటలు నిద్రపోవాలి.

మూడు నుంచి ఐదేళ్లలోపు వారికి .. రోజుకు 10 నుంచి 13 గంటలు నిద్రపోతే ఆరోగ్యం.

పాఠశాలకు వెళ్లే ఆరు నుంచి పన్నెండేళ్ల పిల్లలు రోజుకు 9 నుంచి 12 గంటలు నిద్రపోవాలి.

యుక్త వయసులోకి వచ్చిన వారు ప్రతిరోజూ 8 నుంచి 10 గంటల వరకు నిద్రించాలి.

మంచి నిద్ర రావాలంటే..

పిల్లలు మంచి నిద్రపోయేలా వారి వయసుకు తగ్గట్లుగా కొన్ని అలవాట్లు చేయాలి. పడుకునే మందు పిల్లలు రిలాక్స్ కావాలి. 'బెడ్ రొటీన్స్'ను అలవాటు చేయాలి.


చిన్నారుల రాత్రి భోజనాన్ని త్వరగా ముగించాలి. అలాగే, రాత్రిపూట డిన్నర్ లైట్‌గా ఉండేలా చూసుకోవాలి.

రాత్రిపూట నిద్రపోవడానికి మారాం చేసే పిల్లలకు పెరుగన్నం, అరటిపండును తినిపిస్తే.. త్వరగా పడుకునే అవకాశం ఉంటుంది.

పడుకునే ముందు పిల్లలకు గోరువెచ్చని నీటితో స్నానం చేయిస్తే.. త్వరగా నిద్రపోతారు.

ఇంట్లో అందరూ ఒకే సమయానికి నిద్రపోతే.. వారితోపాటు పిల్లలూ నిద్రలోకి జారుకుంటారు.

సాయంత్రంపూట పిల్లలు ఔట్‌డోర్స్ గేమ్స్‌లో పాల్గొనేలా చూడాలి. దీనివల్ల వారి శరీరం అలిసిపోయి.. త్వరగా నిద్రపోవడానికి ఆస్కారం ఉంటుంది.





# చిక్కుల్లో పాకిస్తాన్ మాజీ కెప్టెన్.. వసిం అక్రమ్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు..



స్పోర్ట్స్ న్యూస్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్):పాకిస్తాన్ మాజీ కెప్టెన్ వసిం అక్రమ్ చిక్కుల్లో పడ్డాడు. గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌కు ప్రచారం చేస్తున్న మాజీ బౌలర్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు చేశారు. జూదం, బెట్టింగ్ యాప్స్‌ను ప్రోత్సహిస్తున్న అక్రమ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ముహమ్మద్ ఫైజ్ లాహోర్‌లోని నేషన్ సైబర్ క్రైమ్ ఏజెన్సీ కి ఫిర్యాదు చేశాడు. విదేశీ బెట్టింగ్ యాప్ 'బాజీ'తో అక్రమ్‌కు సంబంధం ఉందని ఫైజ్ ఆరోపించారు. పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ ఈ బెట్టింగ్ యాప్ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నాడన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ అయిన పోస్టర్, వీడియో క్లిప్‌లో వసీం అక్రమ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌కు మద్దతు తెలుస్తోందని.. ఇది యాప్‌పై సాధారణ ప్రజల్లో ఆసక్తిని పెంచిందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ క్రైమ్స్ యాక్ట్ 2016 కింద అక్రమ్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫైజ్ సైబర్ క్రైమ్ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశాడు.

ఇదిలా ఉండగా.. భారత్‌లో బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన పలువురు సెలబ్రిటీలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నిస్తున్నది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అనేక కేసులను ఏజెన్సీ దర్యాప్తు చేస్తోంది. చాలామంది పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడం, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఆ యాప్‌కు సంబంధించిన ప్రకటనల్లో పాల్గొన్న వ్యక్తులు, ముఖ్యంగా సినీతారలు, క్రికెటర్లపై ఈడీ చర్యలు చేపడుతున్నది. ఈ కేసులో ఈడీ చాలా మంది నటీనటులు, ప్లేయర్స్‌ను ప్రశ్నించింది. ఈ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్ ప్రజల నుంచి డబ్బును దోచుకుంటున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లు తమను తాము నాలెడ్జ్ ఆధారిత గేమింగ్‌గా చూపించుకుంటాయని, కానీ నకిలీ అల్గారిథమ్‌ల ద్వారా అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తాయని దర్యాప్తులో వెల్లడైంది.

# ఆసియా కప్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు దక్కని చోటు.. అసంతృప్తిని వ్యక్తం చేసిన అభిషేక్ నాయర్



స్పోర్ట్స్ న్యూస్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్): వచ్చే నెలలో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియా కప్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చోటు కల్పించకపోవడంపై అందరినీ ఆశ్చర్యపరిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో సత్తా చాటిన, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ వరకు నడిపించిన అయ్యర్‌కు 15 మంది సభ్యుల జట్టులోనే కాకుండా, ఐదుగురు స్టాండ్‌బై ఆటగాళ్ల జాబితాలో కూడా చోటు దక్కలేదు. దాంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే బీసీసీఐ నిర్ణయంపై టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ లాంటి స్టార్ ఆటగాడు కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా ఎలా లేడో నాకు అర్థం కావడం లేదు. అతడిని 20 మందితో కూడిన జట్టులో ఎందుకు తీసుకోలేదో తెలియడం లేదు.

ఈ నిర్ణయం అతనికి జట్టులో ప్రాధాన్యత ఇవ్వడం లేదు అనే స్పష్టమైన సంకేతం ఇస్తుంది' అని పేర్కొన్నాడు. సెలక్షన్ అనేది కేవలం ఆటగాడి ప్రతిభను మాత్రమే కాకుండా, కొంతమంది వ్యక్తుల ఇష్టాలకు ఆధారపడి ఉండవచ్చని నాయర్ వ్యాఖ్యానించాడు. అయితే, జట్టులో చోటు కల్పించకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పందించారు. 'శ్రేయస్ తప్పేమీ లేదు. తాము కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుతానికి అతను తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే' అని కామెంట్ చేశాడు. అలాగే, అభిషేక్ శర్మ బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉన్న ఆటగాడు కావడంతో యశస్వి జైస్వాల్ వంటి ఆటగాడిని పక్కన పెట్టడం అనివార్యమైందని అగార్కర్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 17 మ్యాచ్‌లలో 175.07 స్ట్రయిక్ రేట్‌తో 604 పరుగులు చేసి, అత్యధిక స్కోరర్ చేసిన ఆరో ప్లేయర్‌గా నిలిచాడు. ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆటగాడిని కీలకమైన టోర్నమెంట్‌కు ఎంపిక చేయకపోవడంపై క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అద్భుతమైన ఎంపిక: సెలక్టర్లపై గావస్కర్ ప్రశంసలు



స్పోర్ట్స్ న్యూస్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్):టీమిండియా సెలక్టర్లపై భారత క్రికెట్ దిగ్గజం సునిల్ గావస్కర్ ప్రశంసలు కురిపించాడు. టెస్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ ను తిరిగి టీ20 జట్టులోకి పిలిపించి గొప్ప పనిచేశారని కొనియాడాడు. టీమిండియా టీ20 భవిష్యత్ కెప్టెన్‌గా గిల్ చుట్టూ ఇప్పటి నుంచే జట్టును తయారు చేయాలని సూచించాడు.

అక్షర్‌ను తప్పించి గిల్‌కు వైస్ కెప్టెన్సీ

ఆసియా కప్-2025 టోర్నమెంట్‌కు బీసీసీఐ మంగళవారం తమ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా కొనసాగించిన యాజమాన్యం.. అక్షర్ పటేల్ ను మాత్రం వైస్ కెప్టెన్సీ నుంచి తప్పించింది. అంతర్జాతీయ టీ20లకు ఏడాది కాలంగా దూరంగా ఉన్న టెస్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌తో అక్షర్ స్థానాన్ని భర్తీ చేసింది.

గొప్ప, అద్భుతమైన ఎంపిక

ఈ నేపథ్యంలో గిల్‌ను వైస్ కెప్టెన్ చేయడంపై బీసీసీఐ తీరుపై విమర్శలు వస్తుండగా.. సునిల్ గావస్కర్ మాత్రం భిన్నంగా స్పందించాడు. "దాదాపు రెండు వారాల క్రితం.. ఇంగ్లండ్ గడ్డ మీద అతడు 750కి పైగా పరుగులు సాధించాడు.

అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అలాంటి ఆటగాడిని ఎలా విస్మరించగలరు. అంతేకాదు.. అతడికి వైస్ కెప్టెన్సీ కూడా ఇచ్చారు. దీనిని బట్టి అతడే భవిష్యత్తులో టీ20 జట్టుకు కెప్టెన్ అవుతాడని స్పష్టం చేశారు. నా దృష్టిలో ఇది చాలా చాలా గొప్ప, అద్భుతమైన ఎంపిక" అంటూ సెలక్టర్లపై ప్రశంసల జల్లు కురిపించాడు గావస్కర్.

టీ20 భవిష్యత్ సారథి

ఈ సందర్భంగా జింబాబ్వే పర్యటనలో గిల్ టీ20 జట్టును ముందుకు నడిపించిన తీరును గావస్కర్ ప్రస్తావించాడు. "టీమిండియా 2024లో టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత జింబాబ్వే పర్యటనలో గిల్ కెప్టెన్‌గా రాణించాడు. ఇక ఇటీవల ఇంగ్లండ్‌లోనూ టెస్టు కెప్టెన్‌గా ఆకట్టుకున్నాడు.


బ్యాటర్‌గానూ అత్యుత్తమ ప్రదర్శనతో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. దీనిని బట్టి అతడు ఒత్తిడిని అధిగమిస్తూ.. ఆటగాడిగానూ ఎలా రాణించగలడో మనం అర్థం చేసుకోవచ్చు. టీ20లలోనూ అతడే కెప్టెన్ అవుతాడు" అని గావస్కర్ గిల్‌ను కొనియాడాడు. కాగా ఈసారి టీ20 ఫార్మాట్లో జరిగే ఆసియా కప్ టోర్నీకి సెప్టెంబరు 9- 28 వరకు షెడ్యూల్ ఖరారైంది.

ఆసియా కప్ టీ20-2025 టోర్నమెంట్‌కు బీసీసీఐ ప్రకటించిన జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుబ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకూ సింగ్.

రిజర్వ్ ప్లేయర్లు: ప్రసిద్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్.

# త్వరలో హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్




స్పోర్ట్స్ న్యూస్ ,20 ఆగస్టు (క్రాంతి న్యూస్):హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్(హెచ్‌పీఎల్)కు వేళయింది. సెంటర్ కోర్ట్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌ను రూపొందించింది. అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమై..ప్రతీ శుక్రవారం అభిమానులను అలరించనుంది. ఐపీఎల్ తరహాలో ఫ్రాంచైజీల వారీగా జరుగనున్న లీగ్ కోసం ఈనెల 20న ప్లేయర్ల వేలం జరుగనుంది. గ్రామీణ ప్లేయర్లకు కూడా అవకాశం కల్పిస్తూ ఉన్నత స్థాయి వినోదాన్ని అందించాలనే లక్ష్యంతో లీగ్‌కు రూపకల్పన చేశారు. మొత్తం 12 లక్షల ప్రైజ్‌మనీతో జరుగనున్న లీగ్‌లో ఎనిమిది జట్లు పోటీపడనున్నాయి. ఒక్కో జట్టులో 10 మంది ప్లేయర్లు ఉంటారు. ప్రతీ జట్టుకు ఒక ఐకాన్ ప్లేయర్ కెప్టెన్సీ వహిస్తాడు. రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరుగనున్న టోర్నీలో మ్యాచ్‌లు ఎనిమిది వేదికల్లో జరుగుతాయి.

మన క్రాంతి
KR TV

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## ప్రభాస్ 'ఫౌజీ' ఫొటో లీక్.. ప్రొడక్షన్ హౌస్ వార్నింగ్



హను రాఘవపూడి , ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. 'ఫౌజీ' (వర్కింగ్ టైటిల్)గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా ఈ సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

"ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.

## నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్ నటించిన "నేనెవరు?" టైటిల్ లోగో లాంచ్ చేసిన సినీ ప్రముఖులు!!!!

### దర్శకుడిగా చిరంజీవికి ఉజ్వల భవిష్యత్ ఉందని కితాబు!!!!





ఇటీవల కాలంలో చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్న నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్, "నువ్వేకావాలి, ప్రేమించు" వంటి సూపర్ హిట్ ఫిల్మ్స్ ఫేమ్ సాయికిరణ్, జోగిని శ్యామల ముఖ్యపాత్రల్లో యువ ప్రతిబాశాలి చిరంజీవి తన్నీరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సందేశభరిత వినోదాత్మక చిత్రం "నేనెవరు?" జై చిరంజీవ మూవీ మేకర్స్ పతాకంపై సరికొండ మల్లిఖార్జున్ సమర్పణలో అండేకర్ జగదీష్ బాబు - సకినాన భూలక్ష్మి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంతో వైజాగ్ సత్యానంద్ శిష్యులు అభిలాష్, సాయిచెర్రి హీరోలుగా పరిచయమవుతున్నారు. దీపిక - సోనాక్షి జబర్దస్త్ రాజమౌళి.... ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రం షూటింగ్ ముగించుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది!! త్వరలో విడుదల తేది ప్రకటించుకోనున్న ఈ చిత్రం టైటిల్ లోగోను తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు - ప్రముఖ నిర్మాత కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, వి.సముద్ర ఆవిష్కరించి చిత్ర యూనిట్ కి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ లోని, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్ లో జరిగిన ఈ వేడుకలో చిత్రబృందం పాల్గొని, ఈ సినిమా తామందరికీ పేరు తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు! ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: ధీరజ్ - అప్పాజీ, మాటలు: శ్రీనివాస్, పాటలు: ఎస్.ఎస్.వీరు, మ్యూజిక్: చిన్నికృష్ణ, ఎడిటర్: నందమూరి హరి - తారకరామారావు, సినిమాటోగ్రఫీ: నాయుడు ప్రసాద్ కొల్లి, సమర్పణ: సరికొండ మల్లిఖార్జున్, నిర్మాతలు: అండేకర్ జగదీష్ బాబు - సకినాన భూలక్ష్మి, రచన - దర్శకత్వం: చిరంజీవి తన్నీరు!!

## "పెద్ది"లో రామ్ చరణ్ మాస్ లుక్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో వస్తున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం "పెద్ది" భారీ అంచనాల మధ్య రూపొందుతోంది. నేషనల్ అవార్డ్ విన్నర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. చిత్రంలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త లుక్‌తో కనిపించబోతుండగా, టాప్ సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆలీం హకీం ప్రత్యేకంగా ఈ లుక్‌ను డిజైన్ చేశారు. ఇటీవల వారిద్దరి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జాన్వి కపూర్ కథానాయికగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ, ఏ.ఆర్. రెహమాన్ సంగీతం, నవీన్ నూలి ఎడిటింగ్ అందిస్తున్నారు. రామ్ చరణ్ పుట్టిన రోజు అయిన మార్చి 27, 2026న "పెద్ది" థియేటర్లలో విడుదల కానుంది.

## హీరోయిన్స్‌నే అలా అడిగి ఇబ్బందిపెడతారు

### : అనుపమ పరమేశ్వరన్



సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు.

"సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి"

"టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికరమైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయాను' అని తెలిపారు.

## నా దృష్టిలో సక్సెస్ అంటే.. తృప్తిపరచడమే



అందం, అభినయం, ఆత్మవిశ్వాసం కలగలసిన నటి మృణాల్ ఠాకూర్. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ 'సీతారామం', 'హాయ్ నాన్న' వంటి చిత్రాల్లో తన గ్లామర్‌తో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ప్రస్తుతం ఆమె 'డెకాయిట్' సినిమాలో నటిస్తుంది. అయితే ఈ మధ్య పలు వివాదాలతో మృణాల్ తరచూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే.. ఇక తాజాగా సక్సెస్ అంటే ఏమిటి? అనే ప్రశ్నకు ఆమె ఇచ్చిన సమాధానం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మృణాల్ మాట్లాడుతూ.. 'ఒక సినిమా ఎన్ని కోట్లు కలెక్ట్ చేసింది? ఎంత బడ్జెట్ పెట్టారన్నది కూడా నాకు ముఖ్యం కాదు. నేను ఆ సినిమాలో మంచి ప్రదర్శన ఇచ్చానా లేదా? అదే నాకు ముఖ్యం. నేను బాగా నటిస్తే, సినిమా ఫలితం ఎలా ఉన్నా నా దృష్టిలో అది సక్సెస్ అన్నట్లే. అంటే ప్రేక్షకులను తృప్తి పరచడమే నా దృష్టిలో నిజమైన సక్సెస్. కానీ డబ్బుతో సక్సెస్‌ని కొలిస్తే అది ఎప్పటికప్పుడు మారిపోతుంది. మనసు తృప్తిపడేలా నటిస్తే అదే అసలైన విజయమని నమ్ముతాను. నేను నటనలో ఫెయిల్ అవ్వకూడదు. ప్రేక్షకులకు తెరపై మనం ఎప్పుడు బోర్ కొడతామో అది నిజమైన ఫెయిల్యూర్' అని తెలిపింది మృణాల్. ప్రజంట్ ఈ అమ్మడు మాటలు వైరల్ అవుతున్నాయి.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com